

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
17 వ వసంతంలోకి


మెదక్


సంగారెడ్డి


సిద్దిపేట

శుక్రవారం 1 డిసెంబర్ 2023

# చింతమడకలో...
## ఓటేసిన ముఖ్యమంత్రి కేసీఆర్ దంపతులు





సిద్దిపేటరూరల్, మేజర్ న్యూస్: సిద్దిపేట జిల్లాలోని చింతమడక గ్రామంలో సతీమణి శోభతో కలిసి తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. గ్రామంలోని 13వ పోలింగ్ కేంద్రంలో సీఎం దంపతులు ఓటు వేశారు. సీఎంకు చింతమడక గ్రామం ఒక సెంటిమెంట్, సీఎం దంపతులు చింతమడకకు వెళ్తుండటంతో అక్కడ భారీ భద్రతను ఏర్పాటు చేశారు. ఓట్ల లిస్టులో కేసీఆర్ సీరియల్ నెంబర్ 158గా ఉంది. ఓటరు కార్డు సంఖ్య ఖింఉ 0399691గా ఉంది. సీఎం సతీమణి శోభమ్మ సీరియల్ నంబర్ 159, ఓటరు కార్డు నంబర్ ఖింఉ 0761676గా ఉంది. సీఎం వెంట సిద్దిపేట బిఆర్ఎస్ అభ్యర్థి తన్నీరు హరీష్ రావు, సుడా చైర్మన్ మా రెడ్డి రవీందర్ రెడ్డి, జెడ్పిటిసి శ్రీహరి గౌడ్, రాష్ట్ర సీనియర్ నాయకులు కిషన్ రావు, బి ఆర్ ఎస్ నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ ప్రజలపై...
## విశ్వాసం ఉంది

- ప్రతిపక్షాలు అసత్య ప్రచారాలు చేస్తున్నాయి.
- మళ్లీ బిఆర్ఎస్ అధికారంలోకి వస్తుంది.
- కోనాపూర్ లో ఓటు హక్కు వినియోగించుకున్న బి.ఆర్.ఎస్ మెదక్ అసెంబ్లీ అభ్యర్థి పద్మా దేవేందర్ రెడ్డి.





రామయంపేట మేజర్ న్యూస్ : మెదక్ ప్రజలపై తనకు పూర్తి నమ్మకం ఉందని మళ్లీ తనను గెలిపిస్తారని బి ఆర్ఎస్ మెదక్ అసెంబ్లీ అభ్యర్థి పద్మాదేవేందర్ రెడ్డి అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా రామాయంపేట మండలం పరిధిలోని స్వగ్రామం కోనాపూర్లో కుటుంబ సమేతంగా వచ్చి ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు తాను చేసిన అభివృద్ధి పనులు గెలిపిస్తాయని ధీమా వ్యక్తం చేశారు. మళ్లీ మూడోసారి బి.ఆర్.ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ప్రతిపక్షాలు తప్పుడు సర్వేలు తప్పుడు ప్రచారాలతో ప్రజలను తప్పుదోవ పట్టించాలని చూస్తున్నారని ఆరోపించారు. తాను ఎల్లప్పుడూ నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజలను కంటికి రెప్పల కాపాడుకున్నానని అన్నారు. రామాయంపేట, నిజాంపేట మండలాల్లో ప్రశాంతంగా ఎన్నికలు.

**80 శాతం పోలింగ్ నమోదు.**

అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా రామయంపేట మండలం, పట్టణంతోపాటు, నిజాంపేట మండలంలో ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. ఉదయం 7 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు పోలింగ్ జరగగా 80% పోలింగ్ అయినట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. ఎక్కడ అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కేంద్ర పోలీసు బలగాలు బందోబస్తు నిర్వహించారు. పోలింగ్ కేంద్రాలకు వచ్చి వృద్ధులు వికలాంగుల కోసం వీల్ చైర్లు ఏర్పాటు చేయడంతో పాటు, ఫస్ట్ ఎయిడ్ బాక్సులు అందుబాటులో అధికారులు ఉంచారు .

# పటాన్‌చెరులో..
## ఓటు హక్కును వినియోగించుకున్న అభ్యర్థులు









పటాన్ చెరు లో ప్రశాంతంగా ముగిసిన అసెంబ్లీఎన్నికలు ఓటు హక్కు వినియోగించుకున్న అభ్యర్థులు. పటాన్ చెరు, పటాన్ చెరు నియోజకవర్గంలో అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగాయి. నియోజవర్గం లోని పోలింగ్ స్టేషన్ లో ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు కొనసాగిన ఎన్నికల పోలింగ్. 69 శాతం ఓట్లు పోల్ అయ్యాయి. పటాన్ చెరు నియోజకవర్గంలో మొత్తం ఓటర్లు 3 లక్షల 97 వేల 237 ఓటర్లు ఉన్నప్పటికీని సుమారుగా 69 శాతం పోలింగ్ నమోదు అయింది. నియోజవర్గంలో మొత్తం 405 పోలింగ్ స్టేషన్లో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పటాన్ చెరు లో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అమీన్ పూర్ లో కాట శ్రీనివాస్ గౌడ్ చిట్కుల్ నీలం మధు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు గ్రామంలో చిన్నపాటి ఘర్షణలో జరిగాయి ఇస్నాపూర్ విధి నిర్వహణలో ఉన్న సుధాకర్ గుండెపోటుతో మరణించారు. పటాన్ చెరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థులు గెలుపు మాది అంటే మాది అని ధీమా వ్యక్తం చేస్తున్నారు. అభ్యర్థులు నియోజకవర్గం లోనీ అన్ని పోలింగ్ కేంద్రాలలో పోలింగ్ ప్రక్రియను పరిశీలిస్తూ తెలుసుకున్నారు

నియోజకవర్గంలో చతుర్ముఖ పోటీలలో విజేత ఎవరు అని తెలవాలంటే డిసెంబర్ మూడో తేదీ వరకు వేచి చూడాలి.

## ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్న బి.జె.పి. మహిళా మోర్చా రాష్ట్ర నాయకురాలు బండారి రాధిక



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ఃరాష్ట్ర అసెంబ్లీకి ఏన్నికలు జరిగిన నేపథ్యంలో గురువారం కార్వాన్ భగవాన్‌దాస్ బాగ్ ప్రాంతానికి చెందిన బి.జె.పి. మహిళా మోర్చా రాష్ట్ర నాయకురాలు బండారి రాధిక,ఆమె భర్త బండారి శ్రీధర్‌లుకల్సి కృష్ణ భవన్‌లోని పోలింగ్ బూత్ నెం.120లో తమ ఓటును వేశారు. అదేవిధంగా ఆమె కుటుంబ సభ్యులు బండారి సాయి రాఘవ,బండారి వైష్ణవితోపాటు మంచి రిండులు మొదటి సారిగా తమ విలువైన ఓటును పూర్తిగా సద్వినియోగం చేసుకున్నారు.

## ఓటు హక్కును వినియోగించుకున్న భజరంగ్ సేనా రాష్ట్ర అధ్యక్షులు ఎన్.ఆర్. లక్ష్మణ్‌రావు



సిటీ బ్యూరో,మేజర్ న్యూస్ఃఅసెంబ్లీ ఏన్నికలను పురస్కరించుకుని గురువారం బేగంబజార్‌లోని సరస్వతి బాలికా పాఠశాలలో తెలంగాణ బజరంగ్ సేనా రాష్ట్ర అధ్యక్షులు ఎన్.ఆర్. లక్ష్మణ్‌రావు, తన సతీమణితోకల్సి తమ ఓటు హక్కును పూర్తిగా సద్వినియోగం చేసుకున్నారు. గోషామహల్ నియోజకవర్గంలో బి.జె.పి. అభ్యర్థి టి. రాజాసింగ్ ఏన్నికల్లో విజయం సాధించి, హ్యాట్రిక్‌ను సాధించడం ఖాయమని ఆయన జోస్యం పలికారు.

## ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్న బి.జె.పి. కార్వాన్ ఎమ్మెల్యే అభ్యర్థి టి. అమర్‌సింగ్



సిటీ బ్యూరో,మేజర్ న్యూస్ఃబి.జె.పి. కార్వాన్ ఏమ్మెల్యే అభ్యర్థి టి. అమర్‌సింగ్ గురువారం కార్వాన్‌లో తన ఓటు హక్కును వినియో గించుకున్నారు. అదేవిధంగా బి.జె.పి. నేత,సీనియర్ అడ్వకేట్ విద్యా సాగర్, సంఘ సేవకుడు స్వరూప్‌కుమార్ జైస్వాల్,బి.జె.పి. నేత సునీల్ యాదవ్‌లుకూడ తమ ఓటును సద్వినియోగం చేసుకున్నారు.

### ఎఫ్‌సిఐ కాలనీలో ఓటేసిన కార్పోరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఎల్బీనగర్ నియోజకవర్గం వనస్థలిపురం డివిజన్ కార్పోరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి డివిజన్ పరిధిలోని ఎఫ్‌సిఐ కాలనీలో కుటుంబ సభ్యులతో కలిసి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న బీజేపీ అభ్యర్థి రవికుమార్ యాదవ్,బిక్షపతి యాదవ్



కొండాపూర్,మేజర్ న్యూస్ : తెలంగాణ సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. గురువారం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో శేరిలింగంపల్లి బీజేపీ పార్టీ అభ్యర్థి రవికుమార్ యాదవ్ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. కొండాపూర్ మసీద్ బండ కమ్యూనిటీ హాల్ లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో తన తండి మాజీ ఎమ్మెల్యే బిక్షపతి యాదవ్ తో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు.

ముషీరాబాద్‌లో సీనియర్‌జర్నలిస్టు నర్సింగరావు మృతికి హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ సంతాపం తెలిపారు.నివాళులు అర్పించారు. కవాడిగూడలో జర్నలిస్టు కుటుంబసభ్యులను కలసి పలకరించారు.



ఘనోధైర్యంతో ఉండాలని కుటుంబసభ్యులకు ధైర్యం చెప్పారు. గవర్నర్‌తో పాటు ఆయన తనయ విజయలక్ష్మి కూడా విచ్చేసి కుటుంబ సభ్యులను ఓదార్చారు. –ముషీరాబాద్,మేజర్‌న్యూస్

### ఓటు హక్కు వినియోగించుకున్న సామాజిక కార్యకర్త చేపూరి శంకరయ్య



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃభారత రాజ్యాంగం కల్పించిన వజ్రాయుధం అయిన ఓటు హక్కును ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని అందులో భాగంగా ఎల్బీనగర్ నియోజకవర్గం బిఎన్‌రెడ్డినగర్‌లో తన ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నానని సామాజిక కార్యకర్త, మదర్ థెరిస్సా చారిటబుల్ సొసైటీ అధ్యక్షులు చేపూరి శంకరయ్య తెలిపారు. నేను ప్రతి కచ్చితంగా ఓటు వేస్తానని, ఓటు వేయడం నా బాధ్యతగా గుర్తించడంతో పాటు వృద్దులు, వికలాంగులు ఓటు హక్కు వినియోగించుకోవడంలో తన వంతు సహకారం అందిస్తానని ఈ సందర్భంగా చేపూరి శంకరయ్య అభిప్రాయం వ్యక్తంచేశారు. ప్రలోభాలకు లొంగకుండా ఓటు వేయడం ద్వారా తప్పు జరిగితే నిలదీసే శక్తినిస్తుందన్నారు. తప్పును సరిచేసే అవకాశం ఇస్తుందన్నారు. అభివృద్ధి కాంక్షను బలంగా చెప్పే ధైర్యాన్నిస్తుందని ఈ సందర్భంగా శంకరయ్య తెలిపారు.

## అభివృద్ధి కొనసాగాలంటే తప్పకుండా ప్రతి ఒక్కరూ ఓటేయాలి : మాధవరం కౌశిక్ రావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :ప్రతి ఒక్కరూ తప్పకుండా ఓటు హక్కు వినియోగించుకోవాలని వివేకానంద నగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు తనయుడు మాధవరం కౌశిక్ రావు అన్నారు. వివేకానంద నగర్ డివిజన్ లోని తన తండ్రి మాధవరం రంగారావు తో కలిసి ఆయన తన మొదటిసారి ఓటు హక్కు వినియోగించుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడాతూ యువతీ యువకులు ఇళ్ల నుంచి బయటకు వచ్చి తమ విలువైన ఓటును వేయాలని పిలువునిచ్చారు. ఓటరు ఐడీ ఉన్న యువతీ యువకులందరూ ఇళ్ల నుంచి బయటకు వచ్చి ఓటు వేయాలని కోరారు. గత 10 ఏళ్లలో తెలంగాణ రాష్ట్రం ఎంత బాగా అభివృ‌ఎద్ధి అయ్యింది అని తెలిపారు. హైదరాబాద్ నగరం ఎంత కొత్తగా మారింది అని అన్నారు. లేని నీళ్ళు వచ్చాయ్.. కరెంట్ వచ్చింది. అభివృ‌ఎద్ధి కొనసాగాలంటే. ప్రశాంతమైన జీవితం గడపాలంటే తప్పకుండా ఓటేయాలి అని అన్నారు. మీకు నచ్చిన రాజకీయ పార్టీకి ఓటేయండి అని తెలిపారు. నేను మా కుటుంబ సభ్యులతో కలిసి వచ్చి ఓటేశాను. మీరూ రండి.. ఓటేయండి అంటూ ఓటర్లకు పిలువునిచ్చారు.

### ఎన్నికల్లో కష్టపడిన బిఆర్‌ఎస్ పార్టీ కుటుంబ సభ్యులందరికీ ధన్యవాదాలు



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :గురునానక్ స్కూల్లోని బూత్ నెంబర్ 8లో హిమాయత్ నగర్ కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మి , బిఆర్ఎస్ సీనియర్ నాయకులు జి.రామన్ గౌడ్ లు తమ ఓటును వేశారు. గురువారం ఉదయం కుటుంబ సభ్యులతో కలిసి వెల్లిన కార్పొరేటర్ దంపతులు బూతు వద్ద ఉన్న ప్రజలకు అభివాదం చేశారు. ఓటర్లు ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకునేలా చూడాలని అధికారులకు సూచించారు. నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి దానం నాగేందర్ అత్యధిక మెజార్టీతో విజయం సాధిస్తాడని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ మూడోసారి అధికారంలోకి రావాలంటే ఓటర్లు బూతుల వద్దకు కదిలి వచ్చి కారు గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. గత నెల రోజులుగా ఖైరతాబాద్ బి ఆర్ ఎస్ అభ్యర్థి విజయం కోసం అహర్నిశలు కష్టపడుతున్న నాయకులకు, కార్యకర్తలకు కృ‌ఎతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల్లో తమ వెన్నంటే నిలిచిన మిత్రులు ,అభిమానులు ,శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం డివిజన్లోని పోలింగ్ బూతులను కార్యకర్తలతో కలిసి సందర్శించారు. హిమాయత్ నగర్ లో బిఆర్ఎస్ అభ్యర్థికి అత్యధిక మెజారిటీ వస్తుందని తెలిపారు .రాష్ట్రంలో రాబోయేది కెసిఆర్ ప్రభుత్వమేనని వెల్లడించారు.

భారతీయ జనతాపార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా బండారు విజయలక్ష్మి ని నియమించారు . విజయలక్ష్మి–బండారు దత్తాత్రేయ హర్యానా గవర్నర్ కుమార్తె, అలయ్ బలై ఫౌండేషన్ ఛైర్‌పర్సన్ ,బీజేపీలో క్రియాశీలకంగా ఉన్న నాయకురాలు. ఈమేరకు రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు జి.కిషన్ రెడ్డి, ప్రధానకార్యదర్శి జీ.ప్రేమేందర్‌రెడ్డిలు ఓ పత్రికాప్రకటనలో తెలిపారు.
–ముషీరాబాద్,మేజర్‌న్యూస్



# ఓటు వేసిన సీనియర్ సిటిజన్స్

-ఉప్పల గోపాలరావు, ధర్మపత్ని సరోజినీ దేవిలు

-యువత ఓటు వేయకపోవడం దురదృష్టకరం

-కూకట్‌పల్లిలో 50% పైగా పెరగకపోవడం దురదృష్టకరం

-ప్రజా ఆలోచన వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు ఉప్పల గోపాలరావు



కే పి హెచ్ బీ కాలనీ, మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్రంలో జరిగిన ఎన్నికల సందర్భంగా కూకట్ పల్లి నియో జకవర్గం పరిధిలోని ఆసియాలో అతిపెద్ద కాలనీగా పేరుందిన కూకట్ పల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీలో గల రైన్ ట్రీ పార్క్ (మలేషియన్ టౌన్ షిప్) లో ఓటు హక్కు వినియోగించుకున్నారు ప్రజా ఆలోచన వేదిక అధ్యక్షులు ఉప్పల గోపాలరావు దంపతులు. ఈ సందర్భంగా ఉప్పల గోపాలరావు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని కోరారు. ఓటు ఉన్నవారు నూటికి నూరు శాతం ఉపయోగించుకొని పాలకులకు ఓటు వేస్తే నిజమైన ప్రజాస్వామ్యం ఫఢ్వర్లుతుందని అన్నారు. ఐదేళ్లకోసారి వచ్చే ఎన్నికలు నేతల తలరాతలు మార్చేది ఓటు వజ్రాయుధమన్నారు. పవిత్రమైన ఓటు వేసి రాబోయే ఐదేళ్లకు సుస్థిర ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే విధంగా ఓటర్లు సహకరించక పోవడం దురదృ‌ఎష్టకరమన్నారు. భవిష్యత్తులోనైనా యువత ఓటు హక్కును వినియోగించుకొని మంచి ప్రభుత్వాన్ని ఎన్నుకునే విధంగా విహరచన చేసుకోవాలని సూచించారు.

### నల్లగండ్లలో ఓటు వేసిన శేరిలింగంపల్లి కాంగ్రెస్ అభ్యర్థి వి.జగదీశ్వర్ గౌడ్

గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో శేరిలింగంపల్లి కాంగ్రెస్ అభ్యర్థి వి.జగదీశ్వర్ గౌడ్ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. నల్లగండ్లలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో జగదీశ్వర్ గౌడ్ ఓటు వేశారు.





సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃసీతారాంబాగ్ దేవాలయం ప్రాంగణంలో లతామా ఫౌండేషన్ తరపున 45 రోజులపాటు భారత భాగ్య సమృద్ధి మహాయజ్ఞం కార్యక్రమాన్ని ఎంతో దిగ్విజయంగా నిర్వహించడంలో ప్రధాన కీలక పాత్రను పోషించిన లతామా ఫౌండేషన్ చైర్మన్,యజ్ఞం నిర్వాహకురాలు మాధవి లతా కొంపెల్లను ప్రత్యేకంగా లవ్ ఫర్ కౌ ఫౌండేషన్ ప్రతినిధులు రిధేష్ జాగిర్దార్,శ్రీజగన్నాథ్ మఠ్ సమితి అచ్యుత్ రామానుజాచార్య,ఆలోక్ ప్రసాద్ తివారి,దుర్గా ప్రసాద్ దూబేలుకల్సి ఆమెకు గోమాత ప్రతిమ మెమోంటోను అందజేసి,శాలువాకప్పి ఘనంగా సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ నగరంలో మొట్ట మొదటిసారిగా 45 రోజులపాటు ఏకధాటిగా మహా యజ్ఞం కార్యక్రమాన్ని నిర్వహించి, దిగ్విజయంగా ముగించడం ఎంతో అభినందనీయమన్నారు. మాధవి లతా ఇంతటి బృహత్తరమైన యజ్ఞం కార్యక్రమాన్ని నిర్వహించడం అంటే అంత ఆశామాషీకాని, కార్యాన్ని ఎంతో విజయవంతంగా నిర్వహించి,అందరి మన్ననలు అందుకోవడం ఎంతో ప్రశంసనీయమన్నారు.



సీతాఫలమండి, మేజర్ న్యూస్: ఓటు హక్కును వినియోగించుకున్న సికింద్రాబాద్ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి మేకల సారంగపాణి.

సీతాఫలమండి, మేజర్ న్యూస్: ఓటు హక్కును వినియోగించుకున్న కాంగ్రెస్ నాయకుడు నాగులూరి సాయిబాబా



సూర్య

శుక్రవారం 1 డిసెంబర్ 2023

# పైసలు ఇవ్వలేదని మహిళలు నిరసన



కొండపాక మేజర్ న్యూస్ : కొండపాక మండల పరిధిలోని మర్పడగా గ్రామంలో స్థానిక బి ఆర్ఎస్ నాయకులు ఓటు వేస్తే డబ్బులు ఇస్తామని మహిళల ను మభ్యపెట్టడంతో అందరూ గ్రామంలో మహిళలు పెద్ద ఎత్తున నిరసన తెలియజేశారు ఓటు వేస్తే పైసలు ఇస్తామని చెప్పి పైసలు ఇవ్వలేదని మేము ఓటు వేయ్యం అని ఒక నాయకుని ఇంటి వద్ద గుమిగుడి నిరసన తెలిపిన సంఘటన సిద్దిపేట జిల్లా కొండపాక మండలంలోని మర్పడగ గ్రామంలో చోటు చేసుకుంది. బి ఆర్ ఎస్ నాయకులు మా గ్రామం లో ఇతర పోలింగ్ బూతులకు డబ్బులు ఇవ్వడం జరిగింది అని వారు తెలిపారు.వారికి మాత్రమే ఇచ్చారు మాకేందుకు ఇవ్వలేదని స్థానిక నాయకులను నిలదీయ్యగా నాయకులు సమాధానం ఎడ మెఖం పెట్టారు. ఇట్టి విషయం మీడియా దృష్టికి రాగ మహిళలను అడగాగ మాకు డబ్బులు ఇస్తామని చెప్పి ఇవ్వకుండానే ఓటు వేసి రావాలని వారు అనడం తో మహిళలు ఆగ్రహం వ్యకం చేశారు. ప్రజాస్వామ్యం బిఆర్ ఎస్ పార్టీ ఖూని చేస్తున్నదని బిజేపి కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు.

## పోలీస్ అధికారులను అభినందించిన సిపి శ్వేత



సిద్దిపేట ప్రతినిది, మేజర్ న్యూస్ : ఇన్సిడెంట్ ఫ్రీ ఎన్నికలు నిర్వహించిన పోలీస్ అధికారులను సిబ్బందిని సిపి శ్వేత అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరగడానికి బందోబస్తు నిర్వహించిన పోలీస్ అధికారులను సిబ్బందిని అభినందించారు. ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు, సహకరించిన ప్రజలకు ప్రజా ప్రతినిధులకు, కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి పోలింగ్ స్టేషన్ నుండి ఈవీఎం, వివి ప్యాట్, లను సిద్దిపేట ఇందూర్ ఇంజనీరింగ్ కాలేజ్ స్ట్రాంగ్ రూమ్ కు తరలించి స్ట్రాంగ్ రూమ్ వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ నెల 03 న ఎన్నికల కౌంటింగ్ కు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

## పోలీసులకు దిశానిర్దేశం చేసిన సిపి శ్వేత



సిద్దిపేట ప్రతినిది, మేజర్ న్యూస్ : దుబ్బాక నియోజకవర్గ పరిధిలోని మిరుదొడ్డి, గుడికందుల, అల్వాల్, బలవంతపూర్, అందె, దుంపలపల్లి, తిమ్మాపూర్, చెర్వాపూర్ గ్రామాలలో ఉన్న పోలింగ్ కేంద్రాలను గురువారం రోజున సిపి శ్వేత సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె పోలీస్ అధికారులకు సిబ్బందికి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు నిర్వహించాలని దిశానిర్దేశం చేశారు.


# పైసలు ఇవ్వలేదని మహిళలు నిరసన

కొండపాక మేజర్ న్యూస్ : కొండపాక మండల పరిధిలోని మర్పడగా గ్రామంలో స్థానిక బి ఆర్ఎస్ నాయకులు ఓటు వేస్తే డబ్బులు ఇస్తామని మహిళల ను మభ్యపెట్టడంతో అందరూ గ్రామంలో మహిళలు పెద్ద ఎత్తున నిరసన తెలియజేశారు ఓటు వేస్తే పైసలు ఇస్తామని చెప్పి పైసలు ఇవ్వలేదని మేము ఓటు వేయ్యం అని ఒక నాయకుని ఇంటి వద్ద గుమిగుడి నిరసన తెలిపిన సంఘటన సిద్దిపేట జిల్లా కొండపాక మండలంలోని మర్పడగ గ్రామంలో చోటు చేసుకుంది. బి ఆర్ ఎస్ నాయకులు మా గ్రామం లో ఇతర పోలింగ్ బూతులకు డబ్బులు ఇవ్వడం జరిగింది అని వారు తెలిపారు.వారికి మాత్రమే ఇచ్చారు మాకేందుకు ఇవ్వలేదని స్థానిక నాయకులను నిలదీయ్యగా నాయకులు సమాధానం ఎడ మెఖం పెట్టారు. ఇట్టి విషయం మీడియా దృష్టికి రాగ మహిళలను అడగాగ మాకు డబ్బులు ఇస్తామని చెప్పి ఇవ్వకుండానే ఓటు వేసి రావాలని వారు అనడం తో మహిళలు ఆగ్రహం వ్యకం చేశారు. ప్రజాస్వామ్యం బిఆర్ ఎస్ పార్టీ ఖూని చేస్తున్నదని బిజేపి కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు.




# చింతమడకలో కేసీఆర్ సిద్దిపేటలో హరీష్ రావు



సిద్దిపేట ప్రతినిది, మేజర్ న్యూస్ : జిల్లా పరిధిలోని ముఖ్యమంత్రి స్వగ్రామం చింతమడకలో కేసీఆర్ , జిల్లా కేంద్రంలోని భారత్ నగర్ లో అంబిటస్ స్కూల్ లో మంత్రి హరీష్ రావు గురువారం రోజున కుటుంబ సమేతంగా ఓటు హక్కు వినియోగించుకొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట వ్యాప్తంగా చాలా పాజిటివ్ ఓటింగ్ జరుగుతుందని అన్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడడానికి ప్రజలు ఉత్సాహకంగా పాల్గొంటున్నారని తెలిపారు. గతంలో కంటే పోలింగ్ మెరుగ్గా ఉందన్నారు.రాష్ట్రం ఎవరి చేతుల్లో సురక్షితంగా ఉంటుందో, బాగుంటుందో మేధావులు, విద్యావంతులు ఆలోచించి ఓటు వేయాలని కోరారు. ఓటు అనేది 5 సంవత్సరాల భవిష్యత్ నిర్ణయించేదని చెప్పారు. పట్టణ ప్రాంత ప్రజలు ఓటింగ్ లో పాల్గొనేందుకు ముందుకు రావాలని సూచించారు.

# ఓటు హక్కు వినియోగించుకున్న... బీజేపీ అభ్యర్థి పులిమామిడి రాజు మమత



సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్ : సంగారెడ్డి నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి పులిమామిడి రాజు ఆయన సతీమణి మమత గురువారం స్థానిక రవీంద్ర మోడల్ పాఠశాలలో ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ...ప్రజాస్వామ్యంలో ఓటు విలువ గొప్పదని. ప్రజల తీర్పును శిరసా వహిస్తానని నన్ను ఆశీర్వదించి ఓట్లు వేసిన వారందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు, వందనాలు తెలియజేశారు.

# ప్రశాంతంగా ముగిసిన సార్వత్రిక ఎన్నికలు



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ తెలంగాణ రాష్ట వ్యాప్తంగా జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా సంగారెడ్డి జిల్లా అందోల్ నియోజకవర్గం రాయికోడ్ మండల వ్యాప్తంగా ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు గురువారం నాడు ఉదయం నుండి భారీగా తరలి వచ్చి క్యూలో నుంచొని తమ ఓటును వేయడం జరిగింది,దింతో పోలింగ్ ముగిసేసరికి మండలకేంద్రమైన రాయికోడ్ లో 89.77శాతం ఓటింగ్ నమోదు కాగా చుట్టుప్రక్కల అన్ని గ్రామాల్లో కూడా భారీగా ఓటింగ్ శాతం నమోదు అయ్యింది

# రాయికోడ్‌లో పలు పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ సంగారెడ్డి జిల్లా అందోల్ నియోజకవర్గంలోని రేగోడు, రాయికోడ్, మునిపల్లి, అల్లాదుర్గ్ మండలాల్లోని పలు పోలింగ్ కేంద్రాలలో ఎన్నికల పోలింగ్ సరళిని గురువారం బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చంటిక్రాంతి కిరణ్ పరిశీలించారు.

సూర్య

శుక్రవారం 1 డిసెంబర్ 2023

# మండలంలో ప్రశాంతంగా పోలింగ్



మేజర్ న్యూస్,నంగునూర్:– రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా సిద్దిపేట నియోజకవర్గ శాసనసభ ఎన్నికల సందర్భంగా నంగునూరు మండలంలోని 37 పోలింగ్ కేంద్రాల్లో గురువారం ప్రశాంతంగా పోలింగ్ జరిగింది. నంగునూరు మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా రాజగోపాల్ పేట ఎస్ఐ.మోహన్ రెడ్డి, పోలీసులు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు.పోలింగ్ కేంద్రాల వద్ద ఉన్న వివిధ పార్టీ నాయకులను దూరంగా ఉండాలని సూచించారు. నంగునూరు మండలం లోని రాజగోపాల్ పేటలో ఈవీఎం మోరాయించడంతో పోలింగ్ కొద్దిసేపు నిలిపివేశారు.వెంటనే సరిచేసి పోలింగ్ పునః ప్రారంభించారు.ఉదయం నుండి మధ్యాహ్నం వరకు పోలింగ్ మందకొడిగా సాగింది, మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు వేగం పుంజుకుంది. ఐదు లోపు ఓటింగ్ లైన్ పాల్గొన్న వారిని ఓటు వేయడానికి అవకాశం కల్పించారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న పట్నం కుటుంబం



సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్ : ఓటు హక్కును వినియోగించుకున్న పట్నం మాణిక్యం డిసిసిబి వైస్ చైర్మన్ ఉమ్మడి మెదక్ జిల్లా . సంగారెడ్డి నియోజకవర్గం ఫసల్వాది గ్రామం లోని తన కుటుంబంతో సహా ఓటు హక్కును వినియోగించుకున్న పట్నం మాణిక్యం డిసిసిబి వైస్ చైర్మన్ మరియు పట్నం రవితేజ టిఆర్ఎస్ యువ నాయకులు బాధ్యతగల పౌరునిగా ఓటు హక్కును అందరు వినియోగించుకోవాలని తెలిపారు.

# ముగిసిన ఎన్నికల పోలింగ్



దుబ్బాక సూర్య మేజర్ న్యూస్:దుబ్బాక నియోజక వర్గంలో గురువారం ఉదయం 7గంటలకు ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం 5గంటలకు ముగించింది ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బారి బందోబస్తు ఏర్పాటు చేశారు.కొన్ని చోట్ల ఈ వి ఎం లు మొరా హించగా కొద్ది ఆలస్యంగా పోలింగ్ మొదలైంది.నియోజక వర్గఅభ్యర్థులువారిఓట్లనువినియోగించుకున్నారు. బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి దుబ్బాక మండలం పోతరం లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చెరుకు శ్రీనివాస్ రెడ్డి తోగుట మండలం తుక్కపూర్ లో బి జె పి పార్టీ అభ్యర్థి మాధవ నేని రఘునందన్ రావు దుబ్బాక మండలం బొప్పపూర్ లో వారివారి ఓట్లను వినియోగించు కున్నారు.సాయంత్రం 5.30గంటల వరకు దుబ్బాక నియోజక వర్గంలో 82.75శాతం పోలింగ్ జరిగింది.



# బీఆర్ఎస్,కాంగ్రెస్ శ్రేణుల మధ్య స్వల్ప ఉద్రిక్తత

**–ఎమ్మెల్యే గులాభి చొక్కా దరించి వచ్చాడని కాంగ్రెస్ నాయకుల అభ్యంతరం..**
**–అధికారుల తీరుపై కాంగ్రెస్ శ్రేణుల అసహనం**





బెజ్జంకి,సూర్యన్యూస్: ఎమ్మెల్యే గులాభి రంగు చొక్కా దరించి వచ్చి ఓటర్లను ప్రభావితం చేస్తున్నాడని మండల కేంద్రంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ శ్రేణుల మధ్య స్వల్ప ఉద్రిక్తత ఏర్పడింది. మానకొండూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి రసమయి బాలకిషన్ ఎన్నికల సరళిని పరిశీలించడానికి మండల కేంద్రంలోని పోలింగ్ కేంద్రాన్ని గురువారం సందర్శించేందుకు రావడంతో గమనించిన కాంగ్రెస్ శ్రేణులు అభ్యంతరం తెలిపారు. బీఆర్ఎస్ అభ్యర్థిగా బరిలో నిలిచిన రసమయి బాలకిషన్ తన పార్టీ రంగు చొక్కా దరించి వచ్చి పోలింగ్ కేంద్రాన్ని సందర్శించడం ఓటర్లను ప్రభావితం చేయడమేనని అధికారులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలని నినాదాలు చేస్తూ కాంగ్రెస్ శ్రేణులు నిరసన వ్యక్తం చేశారు.దీంతో బీఆర్ఎస్,కాంగ్రెస్ పార్టీల శ్రేణుల మధ్య స్వల్ప ఉద్రిక్తత నెలకోనగా పోలీసులు ఇరువర్గాలను చెదరగోట్టారు.

# ఓటు కోసం సింగపూర్ నుండి రుక్మాపూర్‌కు

## పేరు తొలగింపుతో చీఫ్ ఎలక్షన్ కమిషనర్‌కు మెయిల్

## ఓటర్ లిస్టులో పేర్లు చేర్పు



చేగుంట: మేజర్ న్యూస్ :– పరాయి దేశంలో ఉన్న భారత వాసి ప్రజాస్వామ్య ఓటు హక్కును వినియోగించుకోవడం కోసం స్వగ్రామానికి చేరుకున్నారు. రుక్మాపూర్ గ్రామానికి చెందిన బస్కే ప్రశాంత్ రెడ్డి ,అనిత దంపతులు గత 15 సంవత్సరాలుగా ఉద్యోగరీత్యా సింగపూర్ లో ఉంటున్నరు. గురువారం జరిగిన ఎన్నికల్లో పాల్గొనేందుకు సింగపూర్ నుండి తమ స్వగ్రామమైన రుక్మాపూర్ కు వచ్చి ఓటు హక్కు వినియోగించుకున్నారు. భారతదేశం ప్రజాస్వామ్య విధానానికి భారతీయతను చాటుకున్నరు.రాష్ట్రంలో జరుగుతున్న ఎన్నికల్లో తమ ఓటు వినియోగించుకోవడం కోసం పోలింగ్ కేంద్రంలోకి వెళ్లి ఓటు హక్కును వినియోగించుకుని తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఓటర్ లిస్టులో తమ పేర్లను తొలగించడంతో నమోదు కోసం రాష్ట్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ వికాస్ రాజుకు మెయిల్ పంపించామని శ్రీకాంత్ రెడ్డి తెలిపారు .ఈ విషయమై దరఖాస్తు మేరకు దుబ్బాక నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి గరిమ అగర్వాల్ దృష్టికి రావడం వల్ల రెండు రోజుల్లో తమ ఓటు హక్కును పునరుద్ధరించినట్లు ఆయన తెలిపారు. ఓటు వేయడం కోసమే సింగపూర్ నుండి రావడం జరిగిందని, గురువారం రుక్మాపూర్ లో కుటుంబ సమేతంగా ఓటు హక్కును వినియోగించుకున్నట్లు ఆయన తెలిపారు.

# చేగుంట పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని



చేగుంట :మేజర్ న్యూస్::– తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సందర్భంగా చేగుంట మండలం కేంద్రంలోని పోలింగ్ బూత్లను మెదక్ జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని గురువారం పరిశీలించారు .జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన పోలింగ్ బూతులను ఎన్నికల ప్రక్రియను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లావ్యాప్తంగా ఎన్నికలు ప్రశాంతంగా జరుగుతున్నాయని తెలిపారు. ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు పూర్యుక్తి చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఓటింగ్ యంత్రాలు జిల్లా వ్యాప్తంగా సక్రమంగానే పనిచేస్తున్నాయని, వాటి వల్ల ఓటర్లకు ఎలాంటి ఇబ్బంది కలగడం లేదన్నారు. గుంపులుగా ఉన్న ప్రజాప్రతినిధులను ,పార్టీ నాయకులను, ప్రజలను ఉండవద్దని ఓట్లు వేసి వెళ్లిపోవాలని ఆమె హెచ్చరించారు .అక్కడే బందోబస్తు నిర్వహిస్తున్న క్విక్ రిలీఫ్ టీం ఇన్స్పెక్టర్ కిరణ్ కు సూచనలు చేశారు. ఓటింగ్ మొత్తం ప్రశాంతంగా జరుగుతుండడం పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు.

# చేగుంట మండలంలో 85. 65% పోలింగ్ నమోదు

## మండలంలో ప్రశాంతంగా ఎన్నికలు



చేగుంట :మేజర్ న్యూస్ :- దుబ్బాక నియోజకవర్గం లోని చేగుంట మండలంలో 85.65% పోలింగ్ నమోదయింది. మండలంలోని అన్ని గ్రామాలలో ఓటర్లు భారీ సంఖ్యలో ఓటు వేసేందుకు బారులు తీరారు. మండలంలో ని అన్ని గ్రామాలలో ఓటింగ్ ప్రశాంతంగా జరిగింది. ఉదయం ఏడు గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ప్రజలు ఓటు వేసేందుకు పోలింగ్ కేంద్రాలకు రావడం జరిగింది. ఎన్నికలు సజావుగా జరిగేందుకు అధికారులు అన్ని చర్యలను తీసుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు పహారాకాశారు .మండల కేంద్రమైన చేగుంటలోని పోలింగ్ బూతులను జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని పరిశీలించారు .అదేవిధంగా దుబ్బాక నియోజకవర్గం లో వివిధ పార్టీల నుండి పోటీ చేస్తున్న అభ్యర్థులు బిజెపి ఎమ్మెల్యే మాధవనేని రఘునందన్ రావు, మెదక్ ఎంపీ, దుబ్బాక నియోజకవర్గం బి ఆర్ ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేస్తున్న చెరుకు శ్రీనివాస్ రెడ్డి చేగుంట పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఓటింగ్ సరళిని పరిశీలించారు. మండలంలో 85% పైగా పోలింగ్ జరగడం పట్ల వారంతా సంతృప్తిని వ్యక్తం చేశారు. పోలింగ్ కేంద్రాలలోకి వచ్చిన వృద్ధులను ,వికలాంగులను, అనారోగ్యంతో బాధపడుతున్న ఓటర్లను వీల్ చైర్ సహాయంతో కేంద్రాలలోకి తీసుకెళ్లి ఓటు వేయించడం జరిగింది. నూతనంగా 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులు మొదటిసారిగా ఓటు హక్కును వినియోగించుకున్నారు .మొదటిసారిగా పోలింగ్ కేంద్రాలలోకి వెళ్లి ఓటు వేయడం చాలా ఆనందంగా ఉందని, తెలంగాణ రాష్ట్ర ఉన్నతికి కృషి చేసే ,తమ భవిష్యత్తు కు భరోసా





క లి గి ం చే అభ్యర్థులకు ఓ ట ు వేశామని వారు తెలిపారు. గ్రామ గ్రామాన ఓటింగ్ కేంద్రాల వద్ద పోలీసు పహారాను పకడ్బందీగా ఏర్పాటు చేయడం జరిగింది .ప్రతి గ్రామంలో ఓటర్లందరూ తమ ఓటు హక్కును వినియోగించేందుకు ముందుకు వచ్చారు.

# జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; అసెంబ్లీ ఎన్నికలు మెదక్ జిల్లాలో ప్రశాంతంగా ఉంది జిల్లాలో చిన్న చిన్న సంఘటన లు మినహా పోలింగ్ ప్రశాంతంగా కొనసాగింది ఉదయం నుండి ఓటర్లు ఓటు వేసేందుకు పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరారు ఉదయం గంటలోపు తొమ్మిది శాతం పోలింగ్ నమోదు కాగా క్రమక్రమంగా పోలింగ్ శాతం పెరుగుతూ వచ్చింది మధ్యాహ్నం సమయానికి జిల్లాలో అత్యధికంగా 51% ఓటింగ్ నమోదయింది జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద సాయంత్రం ఐదు గంటల వరకు పోలింగ్ ప్రక్రియ కొనసాగింది సాయంత్రం ఐదు గంటల వరకు జిల్లాలో 82% పోలింగ్ నమోదైనట్టు ఎన్నికల అధికారులు పేర్కొన్నారు ముగిసే వరకు పోలింగ్ కేంద్రాల్లో కాంపౌండ్ వాల్ లోపల ఉన్న ఓటర్లందరినీ ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించారు ప్రధాన పార్టీల అభ్యర్థులు వారి వారి సొంత గ్రామాలలో కుటుంబీకులతో కలిసి ఓటు హక్కులను వినియోగించుకున్నారు టిఆర్ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్ రెడ్డి తన కుటుంబీకులతో కలిసి సొంత గ్రామమైన కోనాపూర్ లో ఓటు హక్కును వినియోగించుకున్నారు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మైనంపల్లి రోహిత్ రావు తన భార్యతో కలిసి చిన్న శంకరంపేట మండలం కోరిపల్లి గ్రామంలో నిజాంపేట మండల కేంద్రంలో తన ఓటు హక్కు వినియోగించుకున్నారు అభ్యర్థులు నియోజకవర్గం లోనీ అన్ని పోలింగ్ కేంద్రాలలో పోలింగ్ ప్రక్రియను పరిశీలిస్తూ తెలుసుకున్నారు



# వికలాంగురాలిని పోలింగ్ కేంద్రానికి తీసుకువచ్చిన జర్నలిస్టులు



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; నేలపై పాకుతూ పోలింగ్ కేంద్రానికి వెళ్తున్న వికలాంగ యువకులను చూసి చెల్లించి పోయిన జర్నలిస్టులు ఆ వికలాంగులాల్ ని చక్రాల బండిలో పోలింగ్ కేంద్రానికి తీసుకువెళ్లి ఓటు వేయించారు ఈ సంఘటన మెదక్ జిల్లా రామాయంపేట మండలం అక్కన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పోలింగ్ కేంద్రం వద్ద గురువారం గ్రామానికి చెందిన వికలాంగురాలు సంధ్య చిన్నప్పటి నుంచి అంగవైకల్యం కలిగి ఉంది ఆమెకు మొదటిసారి ఓటు హక్కు రావడంతో సంతోషంగా ఓటు వేయాలని ఇంట్లో నుండి పోలింగ్ కేంద్రం వరకు నేలపై పాకుతూ వెళ్ళింది పోలింగ్ సరళిని పరిశీలించేందుకు అక్కడి వెళ్లిన జర్నలిస్టులకు ఆ వికలాంగురాలు కనిపించడం తో జర్నలిస్టులు శంకర్ దాదా చారి నాయని శేఖర్ లు ఆ కేంద్రం వద్ద ఉన్న వీల్ చైర్మన్ స్వయంగా తీసుకువచ్చి పోలింగ్ బూత్ వరకు చక్రాల బండిని దోచుకుంటూ వికలాంగ యువతిని పోలింగ్ కేంద్రంలోకి పంపించారు తాను వినియోగించుకోవడానికి చక్రాల బండి పై తనను విలేకరులు తీసుకువెళ్తున్నారని సంతోషంలో ఆ వికలాంగురాలు కృతజ్ఞతలు తెలిపింది.

# పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన. కాంగ్రెస్ నర్సాపూర్ అభ్యర్థి ఆవుల రాజిరెడ్డి.



కొల్చారం సూర్య మేజర్ న్యూస్ : కాంగ్రెస్ పార్టీ 25 వేల మెజార్టీ లభిస్తుంది. కొల్చారం మండల పరిధిలోని. పైతర. రంగంపేట. చిన్నగనాపూర్. మండల కేంద్రమైన కొల్చారం లో. కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ అభ్యర్థి ఆవుల రాజిరెడ్డి.. పోలింగ్ సందర్భంగా.. పర్యటించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నర్సాపూర్ అసెంబ్లీ స్థానంలో కాంగ్రెస్ పార్టీ. 25 వేల పై మెజార్టీ సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు.. ఈ కార్యక్రమంలో.. మండల పార్టీ అధ్యక్షులు మల్లేశం గౌడ్. సీనియర్ నాయకులు రవీందర్ రెడ్డి. తదితరులు పాల్గొన్నారు,

# ప్రశాంతంగా ఎన్నికలు

## ఘనంగా పెరిగిన ఓటు శాతం



కొండపాక మేజర్ న్యూస్ : కొండపాక కుకునూరుపల్లి మండలాలలో బుధవారం జరిగిన అసెంబ్లీ ఎన్నికలు అధికారులు ప్రశాంతంగా నిర్వహించారు బుధవారం ఉదయం నుండి ఓటరు భారీ సంఖ్యలో ఓటు వేయడానికి ఉత్సాహంగా పాల్గొన్నారు మండలంలో ఓటు శాతం అధికంగా పెరిగింది అధికారులు జాగ్రత్తలు చేపట్టి పోలింగ్ ను ప్రశాంతంగా నిర్వహించేందుకు కృషి చేశారు ముఖ్యంగా యువకులు నిరుద్యోగులు మహిళలు భారీ ఎత్తున పాల్గొని ఓటు హక్కు వినియోగించుకున్నారు ఓటు వేయడానికి ఇతర ప్రాంతాలలో నుండి భారీగా తరలివచ్చి తమ ఓటును వినియోగించుకున్నారు

# ఎన్నికల విధులు నిర్వహిస్తున్న వ్యక్తి గుండెపోటుతో మృతి



పటాన్ చెరు రూరల్ మేటర్ న్యూస్ ; పటాన్ చెరు మండలం ఇస్నాపూర్ లోని 248 పోలింగ్ సెంటర్ లో ఎన్నికల విధులు నిర్వర్తిస్తున్న సుధాకర్ (48) గుండె పోటుతో మృతి కొండాపూర్ వెటర్నిటీ విభాగంలో సహాయకునిగా పనిచేస్తున్న సుధాకర్ చాతిలో నొప్పి రావడంతో అర్ధరాత్రి 12.48 పటాన్ చెరు ప్రభుత్వాస్పత్రికి తీసుకెళ్లగా అప్పటికే గుండె పోటుతో మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు.
బంధువులను పిలిపించి మృతదేహాన్ని అప్పగించిన ఎన్నికల అధికారులు

# ఓటు హక్కును వినియోగించుకున్న పార్టీల అభ్యర్థులు ముఖ్య నేతలు







కూకట్ పల్లి, మేజర్ న్యూస్: గురువారం జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో కూకట్ పల్లి నియోజకవర్గం చెందిన పలువురు నాయకులు కార్పొరేటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. కూకట్ పల్లిలో ఎమ్మెల్సీ కురుమయ్య గారి నవీన్ కుమార్ ఓటు హక్కును వినియోగించుకున్నారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ఆయన సతీమణి వడ్డేపల్లి యామిని వివేకానంద నగర్ డివిజన్లో ఓటు హక్కును వినియోగించుకున్నారు కూకట్ పల్లి కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, బాలనగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి, బోయిన్పల్లి కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్, బాలాజీ నగర్ కార్పొరేటర్ పగడాల శిరీష బాబురావు, మూసాపేట మాజీ కార్పొరేటర్ తూము శ్రవణ్ కుమార్ , ప్రజా ఆలోచన వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు ఉప్పల గోపాలరావు సతీ సమేతంగా కెపిహెచ్బి కాలనీలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. వివేకానంద నగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు, ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, తదితరులు వివిధ పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు ఓటు హక్కును వినియోగించుకున్నారు.

# ఓటు హక్కును సద్వినియోగం చేసుకోండి : ఆశిష్ గౌలికర్



హైదరాబాద్ మేజర్ న్యూస్ :

మలక్ పేట్ నియోజకవర్గం సైదాబాద్ డివిజన్ సిల్వర్ డ్రాప్ స్కూల్ పోలింగ్ స్టేషన్లో ఓటు హక్కును వినియోగించుకున్న సైదాబాద్ బీజేవైఎం కన్వీనర్ గౌలికార్ ఆశిష్. ప్రజా స్వామ్యం పై నమ్మకం ఉన్న ప్రతి ఒక్కరూ ఓటు హక్కు సద్వినియోగం చేసుకోవాలని ప్రజాస్వామ్యం ను రక్షించాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఆశిష్ తెలిపారు.

## ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా ఓటు హక్కును వినియోగించుకోవాలి : శ్రీశైలం గౌడ్

జీడిమెట్ల మేజర్ న్యూస్ :ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బిజెపి అభ్యర్థి కోన శ్రీశైలం గౌడ్ పేర్కొన్నారు. గురువారం గాజులరామారం తత్వ గ్లోబల్ స్కూల్ లో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ అభ్యర్థి అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్ బైక్ పై వచ్చి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్లంతా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఓటు వేయడం మనందరి హక్కు మాత్రమే కాదని, అది మన బాధ్యత అని అన్నారు. తన గెలుపుపై ధీమా వ్యక్తం చేశారు.



# ఓటు హక్కు వినియోగించుకున్న కోఆర్డినేటర్ రెడ్డి సతీష్ అరోరా



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :కూకట్ పల్లి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ సతీష్ అరోరా తన ఓటు హక్కును వినియోగించు కున్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం కేపిహెచ్బి డివిజన్ పరిధిలోని సరోజినీ దేవి మహిళా మండలి భవన్ బూత్ నంబర్ 312లో ఓటు వేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ ఓటు వేయాలని ఆయన పిలువునిచ్చారు. ప్రజల చేతిలో ఉన్న వజ్రాయుధమైన ఓటును వినియోగించుకుంటేనే ఉజ్వల భవితకు బంగారు బాటలు వేసుకోవచ్చున్నారు. ప్రతి ఒక్కరూ ఎటువంటి ప్రలోభాలకు గురికాకుండా నిష్పక్షపాతంగా ఓటు హక్కును వినియోగించుకొని సుపరిపాలన అందించే నాయకుడిని ఎన్నుకోవాలని సూచించారు.



చిత్రపురి కాలనీ లో తమ ఓటు హక్కును వినియోగించుకున్న చిత్రపురి సొసైటీ అధ్యక్షులు అనిల్ కుమార్ వల్లభనేని . జూబ్లీహిల్స్/ మేజర్ న్యూస్

## సాగర్ కాంప్లెక్స్‌లో ఓటు హక్కు వినియోగించుకున్న కౌలె జగన్నాథం



వనస్థలిపురం, మేజర్ న్యూస్:అఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కౌలె జగన్నాదం బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని సాగర్ కాంప్లెక్స్ కాలనీలో కుటుంబ సభ్యులతో కలిసి తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు.



యూసుఫ్ గూడా డివిజన్ వేంకటగిరి బూత్ నెంబర్ 178,179, 180 లలో సేవలందిస్తున్న బీజేపీ నాయకులు సిహెచ్ రాజేందర్ బృఎందం. జూబ్లీహిల్స్/ మేజర్ న్యూస్



కూకట్ పల్లి నియోజకవర్గం కెపి హెచ్బి డివిజన్ 9వ ఫేస్ మహిళా మండలి బిల్డింగ్ లో తన ఓటు హక్కును కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు విని యో గించు కున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కు వినియో గించు కోవాలని ఓటు మన భవిష్యత్తు నిర్ణయిస్తుందని అన్నారు.



రాష్ట్రంలో జరుగుతున్న సార్వత్రిక ఎన్నికలలో భాగంగా వివేకానంద నగర్ లోని క్లబ్ హౌస్ లోని పోలింగ్ కేంద్రంలో కుటుంబ సమేతంగా తమ ఓటు హక్కును బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి అరెకపూడి గాంధీ వినియోగించుకున్నారు. ప్రతి ఒక్కరు విధిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.



వేంకటగిరి వాల్టర్ మెమోరియల్ హై స్కూల్ లో ఓటు వేసిన వి.రమేష్ యాదవ్, చక్రి తదితరులు. జూబ్లీహిల్స్/ మేజర్ న్యూస్



యూసుఫ్ గూడా డివిజన్ శ్రీకృష్ణ నగర్ అమరావతి స్కూల్ లో తమ ఓటు హక్కును వినియోగించుకున్న యూసుఫ్ గూడా కార్పొరేటర్ రాజ్ కుమార్ పటేల్ . జూబ్లీహిల్స్/ మేజర్ న్యూస్



అంబరపేట నియోజకవర్గం, నల్లకుంట డివిజన్ లోని న్యూ నల్లకుంట లో గురువారం ఓటు హక్కును వినియోగించుకున్న అంబరపేట సీనియర్ జర్నలిస్టు కట్టెల నర్సింగ్ రావు దంపతులు



ఉప్పల్ బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి తో మీర్పేట్ హెచ్ బీ కాలనీ డివిజన్ మండల పరిషత్ పాఠశాల తిరుమల నగర్ లో తల్లీ సుశీలమ్మతో కలిసి ఓటు హక్కు వినియోగించుకున్న కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారవు శ్రీనివాస్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు వంజరి ప్రవీణ్.

## ముషీరాబాద్‌లో పోలింగ్‌శాతం 40.28 నమోదు..

ముషీరాబాద్ నియోజకవర్గంలో 40.28 శాతం ఓట్లు పోలయ్యాయి. ఇంకా ఈ శాతం పెరిగే అవకాశం ఉంది. ఉదయం11గంటలకు 10.54శాతం పోలింగ్ శాతం తో ఉన్న పోలింగ్ 2గంటలకు 17.38 వరకు వచ్చింది. కానీ ఓట్లపోలింగ్ ముగిసే సమయానికి 40.28వరకు పెరగడం విశేషం.లె క్కలు పూర్తి అయ్యాక పోలింగ్ శాతం పెరిగే అవకాశం ఉన్నదని అధికారులు పేర్కొంటున్నారు. -ముషీరాబాద్,మేజర్‌న్యూస్



సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా బాలనగర్ మాజీ కార్పొరేటర్ కాండూరి నరేందర్ ఆచార్య బూత్ నెం 59 హోలీ మేరీ స్కూల్ ఫిరోజ్ గూడలో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు.



తమ ఓటు హక్కును వినియోగించుకున్న జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అజారుద్దీన్, తన యుడు అసద్. జూబ్లీహిల్స్/ మేజర్ న్యూస్



రహ్మత్ నగర్ లో తమ ఓటు హక్కును వినియోగించుకున్న కంటెస్టెడ్ కార్పొరేటర్ భవాని శంకర్. జూబ్లీహిల్స్/ మేజర్ న్యూస్



యూసుఫ్ గూడా లో తమ ఓటు హక్కును వినియోగించుకున్న జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉపేంద్ర రెడ్డి . జూబ్లీహిల్స్/ మేజర్ న్యూస్



గాంధీనగర్ డివిజన్లోని బూత్ నంబర్ 2 లేబర్ ఆఫీస్ లో తమ ఓటు హక్కును వినియోగించుకున్న ముషీరాబాద్ శాసనసభ్యులు శ్రీ ముఠాగోపాల్ ముషీరాబాద్/మేజర్ న్యూస్



తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలలో భాగంగా హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని అడ్డగుట్ట విజేత జూనియర్ కాలేజ్ లోని పోలింగ్ కేంద్రంలో తన ఓటు హక్కును కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరు విధిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.



కూకట్ పల్లి నియోజకవర్గం బాలాజీ నగర్ డివిజన్లో ఓటు హక్కును బిజెపి మేడ్చల్ జిల్లా అధికార ప్రతినిధి పట్లోళ్ల సాయినాథ్ రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి వినియోగించుకున్నారు. అనంతరం సాయినాథ్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలందరూ తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు.



శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ కార్పొరేటర్ రంగారావు రోజా దేవి తనయుడు ఓటు హక్కును తన తండ్రి మాధవరం రంగారావుతో కలిసి ఓటు వేశారు.



తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా కూకట్ పల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాధవరం కృష్ణారావు మాతృమూర్తి ఆశీర్వాదం తీసుకున్న అనంతరం ఓటు హక్కును వినియోగించుకున్నారు.

## జల్ పల్లిలో ప్రశాంతంగా పోలింగ్ - 28వార్డులలో 55శాతం జరిగిన పోలింగ్



జల్ పల్లి, మేజర్ న్యూస్ (నవంబర్30):జల్ పల్లి మున్సిపాలిటీలో పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది.పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనియ సంఘటనలు జరగకుండా పహాడీ షరీఫ్ పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.ఉదయం ఏడు గంటల నుండి ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం ఐదు గంటల వరకు జరిగింది.

కొన్నిచోట్ల మాత్రం సమయం ముగిసిన క్యూ లైన్ లలో ఓటర్లు వేచి ఉన్నారు. పోలింగ్ ఉదయం ప్రారంభమైనప్పుడు ఓటర్లు పెద్దగా పోలింగ్ కేంద్రాలలో కనిపించలేదు.కానీ మధ్యాహ్నం నుంచి ఓట్లు వేయడానికి ఎక్కువమంది రావడంతో క్యూ లైన్ లు నిండిపోయాయి. ఉదయం 10:గంటల వరకు 15 శాతం జరిగిన పోలింగ్, 12 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు 55శాతం పోలింగ్ జరిగింది. ఉదయం 9 గంటల వరకు పెద్దగా కనిపించని ఓటర్లు,12 తర్వాత అందరూ ఒక్కసారిగా రావడంతో గంటల కొద్ది లైన్ లో వేచి ఉండవలసిన పరిస్థితి ఏర్పడింది.

బిజెపి,బిఆర్ఎస్ మధ్య చెదురుమధురు సంఘటన జరిగిన పోలీసుల రంగప్రవేశంతో సద్దుమణిగింది.జల్ పల్లి మున్సిపాలిటీలో మొత్తం 28 వార్డులలో 73 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయగా, 55శాతం పోలింగ్ జరిగిందని అధికారులు తెలిపారు.పహాడీ షరీఫ్, కొత్తపేట్, షాహినగర్, వాదే ముస్తఫా లో 45శాతం పోలింగ్ జరగగా, శ్రీరామ కాలనీ,జల్ పల్లి గ్రామంలో 55శాతం పోలింగ్ జరిగింది.

# కొత్తూరు మండలంలో 78 శాతం పోలింగ్

### ఎన్నికల్లో విజయం ఏ పార్టీని వరించనుందోనంటూ మండలంలో మొదలైన ఉత్కంఠ

### మండలంలో పెరిగిన ఓటింగ్ శాతం - కాంగ్రెస్‌కు అనుకూలమంటున్న సర్వేలు





కొత్తూరు, మేజర్‌న్యూస్ (నవంబర్ 30): తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో గురువారం కొత్తూరు మున్సిపాలిటీతో పాటు మండలంలోని 27 పోలింగ్ బూతులలో పోలింగ్ ప్రక్రియ సాఫీగా సాగింది. ఈ సందర్భంగా ఆయా పోలింగ్ కేంద్రాలను ఉదయం ఐదున్నర గంటల నుండి ఎన్నికల అబ్జర్వర్ చంద్రకాంత్‌డాంగే, శంషాబాద్ డిసిపి కె. నారాయణరెడ్డిలు సందర్శించి పర్యవేక్షించడంతో ఓటర్లు. పోలింగ్ కేంద్రాలకు చేరుకుని స్వేచ్ఛాయుత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అదే విధంగా ఇటీవల ఓటుహక్కును పొంది తొలిసారి ఓటింగ్ ప్రక్రియలో పాల్గొన్న యువత ఓటు హక్కును ప్రతి ఒక్కరు సద్వినీయోగం చేసుకోవాలని కోరారు. బుధవారం సాయంత్రమే పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న సిబ్బంది, గురువారం ఉదయాన్నే పోలింగ్ కేంద్రాలలో ఏర్పాట్లను పూర్తి చేసి, మాక్ పోలింగ్ నిర్వహించి, ఓటింగ్‌ను మొదలుపెట్టారు. గురువారం ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ కొనసాగాల్సి వుండగా కొన్ని పోలింగ్ బూతుల్లో సాయంత్రం 6-30 గంటలవుతున్నా కూడా పోలింగ్ కేంద్రాల ఆవరణలో ఓటర్లు బారులు తీరి కనిపించారు. 5గంటల లోపు పోలింగ్ బూత్ ఆవరణలో ఉన్నవారికి ఓటు వేసేందుకు అధికారులు టోకెన్లు ఇచ్చి అనుమతించారు. సాయంత్రం 6-30 గంటల వరకు కొత్తూరు మున్సిపాలిటీతో పాటు మండలంలోని అన్ని పోలింగ్ బూతుల్లో 78 శాతం ఓటింగ్ నమోదయింది. ఓటింగ్ ప్రక్రియ కొనసాగుతున్నందున మండల వ్యాప్తంగా తుది ఓటింగ్ శాతం పెరిగే అవకాశం ఉంది.గురువారం మండలంలోని వివిధ పోలింగ్ కేంద్రాలను కాంగ్రెస్ అభ్యర్థి వీర్లపల్లి శంకర్, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థి పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డిలు వేరు వేరుగా సందర్శించి పోలింగ్ సరళిని పరిశీలించారు.

# చెదురుముదురు సంఘటనలతో ముగిసిన పోలింగ్





మంచాల, మేజర్ న్యూస్ (నవంబర్ 30) : రాష్ట్ర వ్యాప్తంగా నిన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికలు సజావుగా సాగిన, మండలంలో మాత్రం అక్కడక్కడా చెదురుముదురు సంఘటనలు చోటు చేసుకున్నాయి. మండల కేంద్రంలోని పోలింగ్ కేంద్రంతో పాటు, తాళ్లపల్లి గూడ, బండలేమూర్, చెన్నారెడ్డి గూడ గ్రామాలలో పోలీసులు లాఠీ ఝులిపించారు. మండల కేంద్రంలోని ఓ పోలింగ్ కేంద్రం వద్ద గుమిగూడిన వివిధ పార్టీల నాయకులను పోలింగ్ కేంద్రానికి దూరంగా వెళ్లాలని పోలీసులు ఆదేశించిన వినకపోవడంతో పోలీసులు లాఠీలకు పని చెప్పారు. దీంతో పలువురికి స్వల్ప గాయాలయ్యాయి. ఉదయం 7 గంటలకు ప్రారంభమైన పోలింగ్ 10 గంటల వరకు మందకొడిగా సాగిన ఆ తర్వాత ఊపందుకుంది. నోములలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పోలింగ్ కేంద్రం లోపలికి వెళ్లి ప్రచారం చేస్తున్నారని బీఆర్ఎస్ నాయకులు వారితో వాగ్వాదానికి దిగడంతో పోలీసులు ఇరువర్గాలను చెదరగొట్టారు. మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీఐ కాశీ విశ్వనాథ్ ఆధ్వర్యంలో ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు. ఎన్నికలు ప్రశాంతంగా ముగియడంతో అధికారులు ఊపిరిపీల్చుకున్నారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న బీఆర్ఎస్ నాయకులు



కందుకూరు, మేజర్‌న్యూస్ (నవంబర్ 30): కందుకూరు మండలం అగర్‌మియాగూడ గ్రామంలో బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు వద్దేపల్లి రేవంత్‌రెడ్డి, సర్పంచ్ ఈర్లపల్లి భూపాల్‌రెడ్డి, అంజిరెడ్డి, జంగారెడ్డి, యాదిరెడ్డి,జంగారెడ్డి, మహిపాల్‌రెడ్డి, యాదిరెడ్డిలు ఓటు వినియోగించుకున్నారు.

## ఉత్సాహంతో ఓటుహక్కు వినియోగించుకున్న కొత్త ఓటర్లు



మాడ్గుల, మేజర్‌న్యూస్ (నవంబర్ 30):మాడ్గుల మండలంలోని 33 గ్రామపంచాయతిల పరిధిలోని గ్రామాలు, తాండాలలో కొత్తగా ఓటుహక్కు పొందిన యువతీ, యువకులు గురువారం అసెంబ్లీ ఎన్నికల ఓటింగ్‌లో ఉత్సాహంగా పాల్గొని తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా హైద్రాబాద్, ఇబ్రహీంపట్నం తదితర పట్టణాల్లో విద్యాభ్యాసం చేస్తున్న 18యేండ్లు నిండి ఓటుహక్కు పొందిన పలువురు విద్యార్థినీ, విద్యార్థులు స్వగ్రామాలకు చేరుకొని ఓటుహక్కును సద్వినీయోగం చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో నిజాయితి కలిగిన పాలకులను ఎంచుకునేందుకు ఓటుహక్కు వజ్రాయుధం లాంటిదని, ఈ ప్రాంత అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషిచేస్తారన్న నమ్మకం కల్పించినవారికే తాము తొలిసారిగా ఓటువేసినట్లు చెప్పారు.

## నేను ఓటు వేశా మీరు వేయండి - వేయించండి

### బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్



మహేశ్వరం, మేజర్ న్యూస్ (నవంబరు 30):నేను ఓటు వేశా మీరు వేయండి వేయించలని మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్ అన్నారు. గురు వారం నాదర్ గుల్ అంబేద్కర్ నగర్ లోని ప్రాథమిక పాఠశాలలో 286 బూత్ లో ఓటు వేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రతీ ఒక్కరూ సమయం వృథా కాకుండా ఓటు వేసి వృద్ధులు, వికలాంగులకు సహాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును వినియోగించుకున్నప్పుడే ప్రశ్నించే గుణం, స్వాతంత్ర్య ఫలాలు అనుభవించే హక్కు ఉంటుందని అందెల శ్రీరాములు అన్నారు.బాధ్యతగా ఓటు వేసి పోలింగ్ శాతం పెంచి భవిష్యత్ తరాలకు స్ఫూర్తిగా ఉండాలని శ్రీరాములు యాదవ్ ఆకాంక్షించారు.అధికారుల నిర్లక్ష్యం వల్ల ఒక్క ఇంట్లో ఓట్లు జంప్లింగ్ అయ్యాయని చెప్పడానికి నిదర్శనం.. తన సతీమణి అండాలు ఓటు ఒకదగ్గర... నాదీ ఒకదగ్గర వచ్చిందన్నారు.ఓటర్లు అప్రమత్తంగా ఉండి పోలింగ్ బూత్ ను తెలుసుకుని తప్పకుండా గుర్తింపు కార్డును వెంట తీసుకెళ్లాలని సూచించారు.

# తూప్రాన్ మున్సిపాలిటీ పట్టణంలోని ప్రశాంతంగా ముగిసిన పోలింగ్

## మండలంలోని కొన్నిచోట్ల పోలింగ్ మందకొండిగా సాగింది





తూప్రాన్ మేజర్ న్యూస్ : తూప్రాన్ మండలంలో ప్రశాంతంగా ముగిసిన పోలింగ్, శుక్రవారం జరిగిన శాసనసభ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ తూప్రాన్ మున్సిపల్ తో పాటు రూరల్ మండలంలో ప్రశాంతంగా ముగిసింది. ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరుగకుండా పోలింగ్ కేంద్రాల వద్ద పోలీసులతో గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు. మండలంలో 33045 మంది ఓటర్లు ఉండగా అధికారుల అనధికార లెక్కల ప్రకారం మండలంలో సుమారు 83 శాతం,మున్సిపల్ పరిధిలో 76 శాతం ఓట్లు పోలయ్యాయి. జిల్లా ఎస్పీ రోహిణీ ప్రియదర్శిని తూప్రాన్ హైస్కూలులో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసి అక్కడ ఓటర్లకు ఏర్పాటుచేసిన సదుపాయాలను పరిశీలించారు. మండలం వ్యాప్తంగా 37 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటుచేశారు. ఉదయం 7గంటలకు పోలింగ్ ను ప్రారంభించగా పొద్ద టి నుంచే ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు రావడం కనిపించింది. కొన్ని చోట్ల పోలింగ్ మందకొడిగా సాగింది. అన్ని కేంద్రాల వద్ద బీ ఆర్ ఎస్, బీ జే పీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన నాయకులు,కార్యకర్తలు ఓటర్లకు తమ గుర్తులను చూపుతూ ఓట్లు వేయాల్సిందిగా పోటీలతో ప్రచారాలు చేయడం కనిపించింది. కో నాయపల్లి పోలింగ్ కేంద్రంలో గంటసేపు ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ మొరాయించింది. గుండ్రేడ్డిపల్లిలో ఓటింగ్ ప్రక్రియ మందకొడిగా సాగింది. అక్కడ ఓటర్లు చీకటి పడినా బారులుతీరి ఉన్నారు. అక్కడ1224 మంది ఓటర్లకు గాను ఒకే పోలింగ్ కేంద్రం ఉండడంతో పురుష, మహిళా ఓటర్లు క్యూ కట్టారు. ఘనపూర్ లో ఎంపిపి గడ్డి స్వప్న తన భర్తతో కలిసి ఓటుహక్కు వినియోగించుకున్నారు. గుండ్రెడ్డిపల్లిలో వైస్ ఎంపిపి శరణ్య,ఇస్లాంపూర్ లో జడ్పీటీసీ రాణి, పడాల పల్లి లో మున్సిపల్ చైర్మెన్ రవీందర్ గౌడ్ దంపతులు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు.

# కౌడిపల్లి మండలంలో ప్రశాంతంగా ముగిసిన పోలింగ్



కౌడిపల్లి సూర్య మేజర్ న్యూస్ : మండల వ్యాప్తంగా 39 పోలింగ్ కేంద్రాలలో సార్వత్రిక ఎన్నికల పోలింగ్ గురువారం రోజున ప్రశాంతంగా జరిగింది ప్రశాంత వాతావరణంలో ఓటర్లు వారి యొక్క ఓటును వినియోగించుకున్నారు ఉదయం నుండి సాయంత్రం ఐదు గంటల వరకు పోలింగ్ కేంద్రాలలో ఓటర్లు వరుసలో నిలబడి ఓటు హక్కును వినియోగించుకున్నారు సుదూర ప్రాంతాలలో ఉన్న ఓటర్లు వారి వారి సొంత గ్రామంలోనికి వచ్చి ఓటు హక్కును వినియోగించుకున్నారు పోలింగ్ కేంద్రాల వద్ద అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎన్నికల అధికారులు పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు పోలింగ్ కేంద్రాలను ఎమ్మెల్యే మదన్ రెడ్డి ఆయా పార్టీల అభ్యర్థులు సునీత లక్ష్మారెడ్డి ఆవుల రాజిరెడ్డి మురళి యాదవ్ కుత్తాడి నర్సింలు సందర్శించారు వృద్ధాప్యంలో ఉండి నడవలేని వారిని ఆటోలో ద్వారా వీల్ చైర్ ల సహాయంతో పోలింగ్ కేంద్రానికి తీసుకువచ్చి ఓట్లు వేయించారు మండలంలో ప్రశాంతంగా ఓటర్లు తమ యొక్క ఓటు హక్కును వినియోగించుకొని సెల్ఫీలు దిగారు

## ఓటు హక్కు వినియోగించుకున్న జిల్లా ఎన్నికల అధికారి/కలెక్టర్ రాజర్షి షా.



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; సాధారణ ఎన్నికలు 2023 లో, జిల్లా ఎన్నికల అధికారి /కలెక్టర్ రాజర్షి షా తన ఓటు హక్కు ను వినియోగించుకున్నారు. హవేలీ ఘనపూర్ మండలం లో ఔరంగబాద్ తాండా ప్రాథమిక పాఠశాల లో, ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రనీ నంబర్ 211 లో ,సాధారణ పౌరుడిగా, క్యూ లైన్ లో నిలబడి తమ ఓటు హక్కు వినియోగించుకున్నరు. అనంతరం ప్రజలందరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని, మెతుకు సీమ ను 100 శాతం ఓటింగ్ లక్ష్యంతో, మహిళలు,యువత,ప్రజలు పోలింగ్ లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. మెదక్ జిల్లా లో స్వీప్ అధ్వర్యంలో అనేక ఓటరు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, సైకిల్ ర్యాలీ, రంగోలి , విద్యార్థులకు వివిధ అవగాహన కార్యక్రమాలు నిర్వహించామన్నారు.మెతుకు సీమ ను గెలిపించాలన్నారు.

# బోరంచ గ్రామంలో 115 సంవత్సరాలు నిండిన మహిళ ఓటు హక్కు



సంగారెడ్డి మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా గురువారం సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో మానూర్ మండలం పరిధిలో బోరంచ గ్రామానికి ఒక మహిళ 115 సంవత్సరాలు నిండిన మహిళలు ఓటు హక్కు వినియోగించుకున్నారు.

# ఓటమి భయంతోనే దాడులు

- మీ ఇంట్లో మహిళలు లేరా?
- ఆగ్రహం వ్యక్తం చేసిన కాంగ్రెస్ అభ్యర్థి రోహిత్ సతీమణి శివాని రెడ్డి
- దాడి చేసిన వారిపై పోలీస్ స్టేషన్ లో పిర్యాదు



మెదక్ మేజర్ న్యూస్: ఓటమి భయంతోనే బీఆర్ఎస్ నాయకులు తన కారుపై దాడులు చేయడం అమానుషమని కాంగ్రెస్ అభ్యర్థి మైనంపల్లి రోహిత్ సతీమణి శివాని రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం మెదక్ నియోజకవర్గంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో చిన్న శంకరం పేట మండలం కోర్వి పల్లి గ్రామంలో ఓటు హక్కు వినియోగించుకొని రామయంపేట వెళుతున్న క్రమంలో తమ కారుపై టిఆర్ఎస్ నాయకులు దాడి చేశారని పేర్కొన్నారు. దాడి చేసిన వారిపై పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ మెదక్ ఎమ్మెల్యే బీఆర్ ఎస్ అభ్యర్థికి ఓటమి భయం పుట్టుకుందని దీంతోనే దాడులకు పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మీరు ఎలాంటి దాడులు చేసిన భయపడేది లేదని మీలాంటి వారిని ఎదుర్కోవడం కోసమే రంగంలోకి దిగామని హెచ్చరించారు. ఏది ఏమైనా విజయం కాంగ్రెస్ దే అని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట కాంగ్రెస్ నాయకులు జీవన్ రావు రాజేష్ ,సంతోష్ తోపాటు తదితరులు ఉన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన పోలింగ్



మనోహరాబాద్ మేజర్ న్యూస్ ; మనోహరాబాద్ మండలంలో పలు గ్రామాలలో అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా మండలంలో ఆయా పోలింగ్ కేంద్రాలలో ప్రజలు క్యూ లైన్ లో నిలబడి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండల వ్యాప్తంగా పలు గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా అధికారులు పోలింగ్ నిర్వహించారు. యువకులు గ్రామ సర్పంచులు తమ గ్రామాలలో ఓటు హక్కును వినియోగించుకున్నారు.

## ఓటు హక్కును వినియోగించుకున్న ఎమ్మెల్యే దంపతులు





కౌడిపల్లి సూర్య మేజర్ న్యూస్ : నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి ఆయన సతీమణి సుజాత తో కలిసి గురువారం నాడు మండల కేంద్రమైన కౌడిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఓటు హక్కును వినియోగించుకున్నారు అనంతరం మండలంలోని వివిధ పోలింగ్ కేంద్రాలను ఎమ్మెల్యే మదన్ రెడ్డి పరిశీలించారు ఈ సందర్భంగా మదన్ రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సునీత లక్ష్మారెడ్డి భారీ మెజార్టీతో గెలుపొందడం ఖాయమన్నారు